వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ఎన్నికల నిర్వహణపై
# పటిష్ట ఏర్పాట్లు చేసుకోండి
### - నోడల్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



రాయచోటి, మార్చి 12, ప్రభాత వార్త :
సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ నోడల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్‌లో సాధారణ ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులు, ఆర్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేందుకు నోడల్ అధికారులు అన్ని ఏర్పాట్లు ముందస్తుగా చేసుకోవాలన్నారు. పోలింగ్ విధుల నిర్వహణకు సిబ్బందిని సమకూర్చుకోవడంతో పాటు గౌర్హాజరు కాకుండా రిజర్వు సిబ్బందిని కూడా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. పోలింగ్ సిబ్బంది, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, వీడియో వ్యూవింగ్ తదితర అన్ని రకాల ఏర్పాట్లు పక్కాగా ఉండేటట్లు చూడాలన్నారు. భారత ఎన్నికల సంఘం సూచించిన అన్ని అంశాలపై అప్రమత్తంగా ఉండి విధులకు నిర్వహించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు పోలింగ్ మెటీరియల్ సరఫరా లోటుపాట్లు లేకుండా చూసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ప్రకారం ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఖర్చు వివరాల పర్యవేక్షణపై చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ జాబితాకు సంబంధించి వచ్చిన ఫారంర 6 నుంచి 8 వరకు అన్ని పక్కాగా వెరిఫై చేసి జాబితా సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలింగ్ స్టేషన్‌ను ఒకటి రెండు సార్లు విసిట్ చేసి లోకేషన్స్ గుర్తించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ స్లేషన్లను గుర్తించి అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వెబ్ కాస్టింగ్ వీడియోగ్రఫీ సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బిఎల్ఓలు తమకు కేటాయించిన విధులను పక్కాగా నిర్వహించాలన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికలను ప్రతి ఒక్కరూ చాలెంజ్‌గా తీసుకొని ఎటువంటి చిన్న పొరపాటు కూడా జరగకుండా ఎన్నికలు నిర్వహించి అన్నమయ్య జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్‌ఖాన్, ఎఎస్‌పి డాక్టర్ రాజ్ కమల్, డిఎఫ్ఓ శుభం, డిఆర్ఓ సత్యనారాయణ, నోడల్ అధికారులు, ఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## గూడ్స్ హెడ్ ప్రారంభం

ముద్దనూరు, మార్చి 12, ప్రభాతవార్త: అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధిలో భాగంగా ముద్దనూరు రైల్వే నిలయంలో గూడ్స్ హెడ్‌ను మంగళవారం ప్రారంభించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి ఉత్సవ విధానం ద్వారా ముఖ్యఅతిధిగా పాల్గొన్న జెడ్ ఆర్ యు సిసి మాజీ సభ్యుడు శివనారాయణ రెడ్డి మాట్లాడుతూ వన్ స్టేషన్ వన్ ప్రోడక్ట్ కింద దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని గుంతకల్ డివిజన్ పరిధిలో ముద్దనూరు రైల్వేస్టేషన్‌లో చేతివృత్తుల ఉత్పత్తులవిక్రయ కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు శశిధర్ రెడ్డి, రైల్వే అధికారులు తేజ్‌దీప్, రాధాకృష్ణయ్య, రవి, గంగయ్య, భాస్కర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.




# అనుమతులు లేని మెడికల్ కాలేజి పేరుతో తప్పుదోవ

**- ఓడిపోతామనే భయంతోనే హడావిడిగా ప్రారంభోత్సవాలు**
**- ఉపాధిహామీలో 349 వర్కులతో తప్పుల తడకలు - మా మిత్రుని రాకతో రాజకీయ పూనకాలే**
**- పులివెందుల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి**

పులివెందుల, మార్చి 12, ప్రభాతవార్త ః
కేంద్ర ప్రభుత్వం నుండి ఎటువంటి అనుమతులు లేకుండానే పులివెందులలో మెడికల్ కాలేజి ప్రారంభించామంటూ ప్రజలను తప్పుదోవ పెట్టించేందుకు వైకాపా నాయకులు ప్రయత్నిస్తున్నారని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి అన్నారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సోమవారం సీఎం చేతుల మీదుగా నర్సింగ్ కాలేజిని ప్రారంభించి మెడికల్ కాలేజిని ప్రారంభించామంటూ వైకాపా చెప్పుకోవడం దారుణం అన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పులివెందులలో ప్రారంభించిన అన్ని నిర్మాణాలు ఇంకా జరుగుతూనే ఉన్నాయని, కానీ ఓడిపోతామనే భయంతోనే అసంపూర్తి నిర్మాణాలను ప్రారంభించారన్నారు. అసంతృప్తులకు ఎన్నికలు దగ్గర పడుతున్న నేపత్యంలో దగ్గర చేసుకునేందుకు హడావిడిగా గ్రావెల్ రోడ్ల పేరుతో ఉపాధిహామీ పథకం కింద 349 పనులను అసంతృప్తులకు ఇచ్చి బిల్లులు చేసుకునేందుకు రోడ్ల నిర్మాణాలు వివిధ దశలను ఒకేసారి అప్‌లోడ్ చేశారని, కానీ వాటి పనిదినాలు సరిపోకపోవడంతో తికమక పడుతున్నారని, ఇలా ఉపాధిహామీ పథకం కింద గ్రావెల్‌రోడ్డు పనులన్నీ తప్పుల తడకలుగా



నమోదు చేశారని, దీనిపై ఒక బీజేపీ నాయకుడు ఫిర్యాదు చేయగా కలెక్టరుకు విచారణ చేయాలని ఆదేశాలు రావడంతో జుట్టు పీక్కుంటున్నారన్నారు. కావల్సిగానే తప్పుల తడకలుగా నమోదు చేసి బిల్లులు కాకుండా ఆపి అసంతృప్తులను ఈ ఎన్నికల్లో తమవైపు నడవాలన్న దురుద్దేశంతోనే చేశారని, ఇవన్నీ ప్రజలకు తెలుసునన్నారు. తనను ఎదుర్కోవడానికి వైకాపా పులివెందుల నియోజకవర్గంలో పన్నాగాలు పన్నుతోందన్నారు. అందుకు నిదర్శనం సింహాద్రిపురం మండలంలోని రైతులకు సంబంధించి జలకళ పథకం కింద ఉచితంగా బోర్లు వేసుకోవడానికి 150 బోర్లు మంజూరు కాగా ఒక కసనూరు గ్రామానికే 47 బోర్లు కేటాయించారన్నారు. అంటే తనను ఎదుర్కోవడానికి కసనూరు గ్రామంలో పన్నాగాలు ఎలా పడుతున్నారో అర్థమవుతోందన్నారు. నామిత్రుడు దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డికి హత్యకేసులో హైకోర్టు బెయిల్ మంజూరు చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. దీంతో పులివెందులలో ఎన్నో రోజులు చప్పగా సాగిన రాజకీయం మామిత్రుని రాకతో కాంతార సినిమాలో లాగా రాజకీయంలో పూనకాలు వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, మైనార్టి నాయకులు మహబూబ్‌బాషా, నాయకులు కాంబల్లె గంగాధర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి పట్టణ అభివృద్ధి.. సుందరీకరణే ధ్యేయం
### - విద్యుత్తు స్ట్రీట్ లైట్ల ప్రారంభ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి గ్రామీణ, మార్చి 12, ప్రభాతవార్త: రాయచోటి పట్టణ అభివృద్ధి, సుందరీకరణే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. రాయచోటి పట్టణంలోని గున్నికుంట్లరహదారి మార్గంలో రింగ్ రోడ్డు-పెమ్మాడపల్లె చెరువు కట్ట వరకు నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు స్తంభాలకు అమర్చిన ఎల్ఈడీ వీధి లైట్ల ప్రారంభ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాషా, వైస్ ఛైర్మన్ దశరథ రామిరెడ్డితో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని గున్నికుంట్ల రహదారి మార్గంలో రహదారిని సుందరంగా విస్తరణ చేయడంతో పాటు నూతనంగా విద్యుత్తు స్తంభాలకు ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రధాన కూడళ్ల సుందరీకరణతో పట్టణ అభివృద్ధికి మరో ముందుడుగు పడిందన్నారు. మరింత అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని వచ్చే ఎన్నికల్లో వైకాపాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకుడు, పల్లపు రమేష్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ కొలిమి హారూన్, షబ్బీర్, ఫయాజ్ అహ్మద్, నవాజ్, ఆర్ట్స్ శంకర్, జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా ముగిసి గంగమ్మ జాతర

**-అమ్మవారికి పెద్ద సంఖ్యలో భోణాలు,తలనీలాలు సమర్పించిన భక్తులు**
**-మైలు తిరుణాల రోజు కూడా తగ్గని జనం**
**-వందల సంఖ్యల బెల్లపు చెరుకు లారీలు**
**-భక్తులను అలరించిన రేలారే రేలా,చెక్కభజనలు**

లక్కిరెడ్డిపల్లె,మార్చి12, ప్రభాతవార్త:
లక్కిరెడ్డిపల్లె మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన గంగమ్మ జాతర శుక్రవారం ఆత్యంతవైభవంగా ముగిసింది, 2వ రోజుల శుక్రవారం మైల తిరుణాల రోజు కూడా సాయంకాలం 6వరకు భక్తుల రద్దీ తగ్గలేదు. ఈ జాతరకు దాదాపుగా రెండున్నర లక్షల మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి దర్శనం కోసం ఏర్పాటు చేసిన 3 క్యూ లైన్లలో భక్తులు కిక్కిరిశారు. తెల్లవారు జామున అమ్మవారికి మొక్కులు ఉన్నవారు చాందినీ బండ్లు,ఎద్దుల బండ్లు, కుంకుమ బ ండి అమ్మవారి దేవాలయం చుట్టు మంగళవాయిద్యాలతో డప్పులతో బాణసంఛా పేలుస్తూ అమ్మవారి ఊరేగింపు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో తలనీలాలు సమర్పించారు ఆలయ సిబ్బంది భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమకూర్చి భక్తులకు 10 నీటి ట్యాంకర్లు రెండు రోజుల పాటు నిర్వహించారు.అయ్యప్ప స్వామి సేవ సమితి అద్వర్యంలో దాతల సహకారంతో మజ్జిగప్యాకెట్లు,మంచి నీటిబాటిళ్ళు మంచి నిటి ప్యాకేట్ల అందజేశారు. గతంలో ఎప్పుడూ లేని విదంగా ఈ ఏడాది అధిక సంఖ్యలో గళ్ళపు చెరుకులు, దుకాణాలు, అధిక సంఖ్యలో జాతరకు హాజరయ్యాయి. జారతకు వచ్చిన భక్తులు బెళ్ళపు చెరుకులు తీసుకుపోవడం ఈ జాతరకు ఆనవాయి తీ. విఆర్‌వో సుదర్శన్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ కిశోర్,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూశారు. అనంతరం చాగలగుట్టపల్లె గంగమ్మతల్లి ని పల్లకిలో ఆలయంలోకి తిసుకోచ్చి అమ్మవారికి పూజలు చేసి అమ్మవారిని చాగలిగుట్టపల్లె గ్రామానికి తీసుకెళ్ళారు. గొళ్ళపల్లె గంగమ్మను కూడా చెల్లు వంశీయులైన నారాయణ కుంటుంబ సభ్యులు సూరి,మునింద్ర,రవి,శ్రీనివాసులు పూజారి గొళ్ళపల్లెకు తీసుకెళ్ళారు. విగ్రహాల పూజ అనంతరం గంగమ్మ జాతర ముగింది.జాతరలో చెక్క భజనలు ,రేలారే రేలా సాంస్కృతిక కార్య క్రమాలుభక్తులను ఎంతాగానో అకటుకుంది ,జాతరలో భక్తులు ఇతర ప్రాంతాలనుండి వచ్చివారు తిరిగి ప్రయాణం చయక ముందే పులివెందులు డిపో వారు బస్సులను అపి వెయడంతో ప్రయివెట్ వాహనాదారులు భక్తులనుండి అదిక వసూళ్ళ చేశారు. ప్రతి సంవత్సరం ఆర్టిసి వారు మైయిలు తిరుణాల సాయంకాలం వరకు బస్సులను నడిపెవారు ఈ సంవత్సరం భక్తులు ఇబ్బందులు గురైయ్యరు, కోనంపేట పిహెసీ డాక్టర్ సిద్ధయ్య ఆద్వర్యంలో భక్తులకు వైద్య సేవలు నిర్వహించారు.అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులు జిల్లా అదికారులు అన దికారులు జాతరలోని అమ్మవారిని దరి శ్ంచుకున్నారు. తదితర రాజకీయ నాయకులు, ప్రముఖులు అమ్మవారికి దర్శించుకున్నారు.

### కట్టుదిట్టమైన పోలీసుబందోవస్తు

కట్టుదిట్టమైన భద్రతా వలయంలో గంగమ్మ ఆలయ ఏర్పాట్లు జాతర సందర్భంగా ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాయచోటి డిస్పీ మహబుబ్ బాష,లక్కిరెడ్డిపల్లె సీఐ గంగనాధ బాబు, ఎస్ఐ విష్ను వర్దన్ ఆధ్వర్యంలో గంగమ్మ ఆలయంలో 16 సీసీ కెమరాలను ఎర్పాటు చేసి ప్రతేక్య ఏర్పాటు చేశారు జాతరతో పాటు చుట్టు పక్కలా ప్రాంతాల కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు.అలాగే జాతరలో ఎన్నడూ లేని విధంగా 400మంది పోలీసు సిబ్బంది గట్టి బందోభస్తు నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లాలోని ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన నలుగురు సీఐలు, పలు మండలాలకు చెందిన 16మంది ఎస్ఐలు, 400మంది పోలిస్ సిబ్బంది,సీసిఎస్,స్పెషల్ పార్టి పోలిసులు జాతరలో బందోబస్తు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలను జాతర ప్రాంగాణంలోకి రానివ్వకుండా దూరంగా ఏర్పాటు చేసిన పార్కింగ్ వుండేలా ప్రజలకు అసౌకర్యం లేకుండా చర్యలు







చేపట్టారు.

ఆర్టీసీకి రూ.15లక్షల ఆదాయం :
గంగమ్మజాతరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక బస్సుల వల్లన రాయచోటి, పులివెందుల, కడప, రాజంపేట జమ్మలమడుగు డిపోలకుగాను రూ.10లక్షలకు పైగానే ఆదాయం వచ్చిందని రాయచోటి డిపో మేనేజర్ తెలిపారు.

## 1కోటి 20లక్షలతో 16కాలువల నిర్మాణానికి
# ఎమ్మెల్యే భూమిపూజ

ప్రొద్దుటూరు, మార్చి 12, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాతీ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీలో కాలువలు లేక ప్రజలు ఎంతో అసౌకర్యానికి గురవుతున్న నేపథ్యంలో మంగళవారం ఒక కోటి 20లక్షలతో16కాలువల నిర్మాణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కాలనీ ప్రజలకు తాను మాటిచ్చానని మాట నిలబెట్టుకున్న తర్వాతే ఓట్లు అడగడానికి మీ ప్రజలముందుకు వస్తానని చెప్పిన మాటను



ఆయన గుర్తు చేశారు. అందుకే కాలువలను నిర్మించేందుకు నిదులను మంజూరు చేయించడంలో ఎన్నో ఇబ్బందులకు గురయ్యానని అయినా మాట నిలబెట్టుకునేందుకు సంతోషంగాఉందని పేర్కొన్నారు. స్థానిక నాయకత్వం కాలనీ అభివృద్ధికై ఎన్నో సార్లు తనను కలిసిందని ఈ సంధర్భంగా వారిని అభినందించారు. ఐదేళ్లపాటు అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధిచేసిందో స్పష్టం చేసి ఓటు అడిగేందుకు ప్రజలకు ముందుకు రావాలని సూచించారు. నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయకుండా ఓటు అడిగే అర్హత టిడిపి నాయకులకు లేదన్నారు. తాము చెప్పిన మాటలు నిలబెట్టుకున్నాము కాబట్టి ఓట్లు అడిగేందుకు తమకి అర్హత ఉందని స్పష్టం చేశారు. ఏ పార్టీ ప్రభుత్వంలో ప్రజలకు మేలు జరిగిందే నియోజకవర్గం అభివృద్ధి చెందింతో ప్రజలు గుర్తించాలని ఆ పార్టీనే ఆశీర్వదించాలనివిజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్పీపీఏ మెంబర్ కాకర్ల నాగేశారెడ్డి, బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి కంభం వెంకటేశ్వర్లు, కృష్ణబలిజ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌తుపాకుల వెంకటరమణ మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో
## 10 గొర్రెలు మృతి
### - 10 గొర్రెలకు తీవ్ర గాయాలు



## అర్హులైన హెల్త్ అసిస్టెంట్లులకు
# రెగ్యులర్ నియామక ఉత్తర్వులు ఇవ్వాలి - జెఏసి

రాయచోటి, మార్చి 12, ప్రభాత వార్త :
రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖలో గత 20 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న అన్ని విధాలా అర్హులైన జిఒ ఎంఎస్ నెంబర్ 1207 ద్వారా కాంట్రాక్టు ఉద్యోగ నియామక ఉత్తర్వులు పొందిన 966 మంది మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లు (మేల్) నిధి పోర్టల్ నందు తక్షణం నమోదు చేసి వెంటనే రెగ్యులర్ నియామక ఉత్తర్వులు ఇవ్వాలని వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్య కార్యదర్శి కె. ధనుంజయరెడ్డి ఐఎఎస్ సోమవారం ఎపి డిఎస్సీ కాంట్రాక్టు పారా మెడికల్ ఉద్యోగుల జెఏసి రాష్ట్ర కన్వీనర్ యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి విజ్ఞాపన పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా విశ్వనాథరెడ్డి మాట్లాడుతూ అందరికీ న్యాయం జరిగేలా చూస్తామని చెప్పారు. అక్కడే సిఎం ఒఎస్‌డి కృష్ణమోహన్‌రెడ్డి వినతి పత్రం అందజేశారు. అంతకముందు వైఎస్ జయమ్మ కాంప్లెక్స్ సమీపంలో ఏర్పాటు చేసిన స్పందన శిబిరంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్దేశించిన రాసిన వినతి పత్రంలో అందజేసి రషీదు తీసుకోవడం జరిగింది. అదే రోజు



సాయంత్రం పులివెందుల మెడికల్ కాలేజీ ప్రారంభోత్సవం అనంతరం కడప స్టేట్ గెస్ట్ హౌస్ చేరిన రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎం.టి క్రిష్ణబాబు ఐఎఎస్‌కు వినతి పత్రం అందజేశారు. 2002 డిఎస్సీ రాసిన వారిలో కొందరిని మాత్రమే రెగ్యులర్ చేసి జిఒ నెం. 1207 ద్వారా కాంట్రాక్టు మల్టీ పర్పస్ హెల్త్ అసిస్టెంట్లు (మేల్) నియామకాలు పొందిన 966 మందిని రెగ్యులర్ చేయలేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్య కార్యదర్శి ఎం.టి క్రిష్ణబాబు ఐఎఎస్ మాట్లాడుతూ కోర్టు కేసులు అడ్డంకులు లేకుండా చేసే పనిలో ఉన్నామని, ఆ తర్వాత వెంటనే రెగ్యులర్ నియామక ఉత్తర్వులు ఇస్తామని, అలాగే వంద శాతం వేతనాలు వెంటనే ఇస్తామని తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మేసా ప్రసాద్, జిల్లా కన్వీనర్లు విఎస్ మునిరెడ్డి, వై.పి వెంకటరెడ్డి తదితరుల బృందం ఉన్నారు

# పవుగ్రాసం, మామిడిచెట్లు అగ్నికి ఆహుతి

**- నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు- రూ.2 లక్షల విలువ చేసే పశుగ్రాసం నష్టం**

గాలివీడు, మార్చి 12(ప్రభాతవార్త):
ఆకతాయిలు చేసిన కోతి పనులకు మూగజీవాల మేత అగ్నికి ఆహుతైంది. జీవనోపాధికి ఆధారమైన పశువుల మేత కోసం అహర్నిశలు కష్టపడి సాగు చేసుకున్న గడ్డి అగ్నికి ఆహుతి కావడంతో బాధితులు తీవ్రంగా నష్టపోయారు. వివరాలలోకి వెళ్లితే.. మండలంలోని నూలివీడు పంచాయతీ జిల్లావాండ్లపల్లెకు చెందిన నక్కల సుమిత్రమ్మ, మడక కృష్ణయ్యలు రబీ సీజన్లో బోరు బావి కింద వేరుశనగ సాగు చేశారు. పంట పడుచుకున్న అనంతరం వేరుశనగ కట్టను వామిగా అమర్చుకున్నారు. మంగళవారం సాయంత్రం ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు వేరుశనగ వాములకు నిప్పు పెట్టారని అవి పూర్తిగా ఖాళీ బూడిదైందని బాధితులు వాపోయారు. 7 ఎకరాలలో సాగు చేసిన వేరుశనగ పశుగ్రాసం పూర్తిగా కాలిపోవడంతో దాదాపుగా రూ.2 లక్షల వరకు నష్టం వాటిల్లిందన్నారు. నాకు మూడు ఆవులు కలవని వాటికి ఎండాకాలంలో పశుగ్రాసం అవసరం కనుక చాలా జాగ్రత్తగా పశుగ్రాసాన్ని భద్రపరచుకున్నానని అయినప్పటికీ ఎవరో నిప్పు పెట్టడంతో కాలిపోయిందని బాధితురాలు నక్కల సుమిత్ర తెలిపారు. ఈ ఎండాకాలంలో పశుగ్రాసం లేకపోతే పశువులకు మేపుకోలేమని తమ ఆవేదన వ్యక్తం చేసింది. పశుగ్రాసంతో పాటు మామిడిచెట్లు కూడా కాలిపోయాయని పేర్కొంది. నాకు 50 మూగజీవాలు కలవని వాటి పోషణ నిమిత్తం వేరుశనగను సాగు చేసి దానిని వామిగా ఏర్పాటు చేసుకున్నానని మడకా కృష్ణ తెలిపారు. కానీ ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతోఓ నా వామి కూడా పూర్తిగా కాలిపోయిందని ఆయన పేర్కొన్నారు. దాదాపుగా రూ.2 లక్షల విలువ చేసే పశుగ్రాసం కాలిపోయిందని తెలిపారు.





### వైసీపీకి ఓట్లు వేసి మరళా మోసపోకండి
### :అనుభవజ్ఞుడైన చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం

బద్వేలు,మార్చి 12 ప్రభాతవార్త : ఒక్క ఛాన్స్ పేరుతో రా ష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వైసీపీకి ఓట్లు వేసి ప్రజలు మరళా పోవద్దని, అనుభవజ్ఞుడైన చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని టీడీపీ యువనేత రితేష్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆయన ఎమ్మెల్యే అభ్యర్థి రోశన్నతో కలిసి ఆంజనేయ స్వామి గుడి వీధి, శేఖర్ హాల్ వెనుక, కోదండరామ రైస్‌మిల్, ఫాతిమానగర్ లలో ఇంటింటికి తిరుగుతూ టీడీపీ ప్రవేశపెట్టనున్న సూపర్ 6 పథకాలను వివరించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోపే తాను వ్యక్తిగతంగా చొరవ తీసుకుని వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు.రాజధాని రాష్ట్రం ఏదైనా ఉంది అంటే ఏపీనే అని ఎద్దేవాచేశారు. వైసీపీ హయాంలో బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి మాటే ప్రజలు మరిచారని దుయ్య బట్టారు. టీడీపీ హయాంలో బద్వేలు కేటాయించిన నిధులను వైసీపీ హయాంలో తామే నిధులను తీసుకొచ్చినట్లు చెప్పుకోవడం సిగ్గుచేటని, ఆ నిధులతో చేపట్టిన పనులు కూడా సక్రమంగా లేవని మనుషులు లేనిచోట రోడ్లు వేయడం, మనుషులు ఉన్న డ్రైనేజీలు లేకుండా రోడ్లు వేయడం, అలాగే వేసిన రోడ్లు రాళ్లు తేలిపోవడం జరుగుతోందన్నారు. అలాగే పలువురు కబ్జాదారులు చేసిన భూములను తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వాటిని స్వాధీనం చేసుకుని ప్రభుత్వ అవసరాలకుమరియు ఎదలకు పంచిపెడతా మన్నారు. అలాగే పేద, మధ్యతరగతి ప్రజలు ఆకాశాన్నంటే ధరలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తాము వెళ్లిన ప్రతిచోట తమ ఆశీర్వాద యాత్రకు అనూహ్య స్పందన వస్తోందని, ఇదే తమ పార్టీ గెలుపునకు సంకేత మన్నారు.రా ష్ట్రంఅభివృద్ధిలో పయనించాలంటే ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలన్నారు.

### ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా చూడమ్మ కరశీ శ్రీ అనంతపురం గంగమ్మ దేవత జాతర మహోత్సవం సందర్భంగా పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి సతీమణి

లక్కిరెడ్డిపల్లె
ప్రజలందరూ సుభిక్షంగా ఉండేలా చూడమ్మ గంగమ్మ తల్లి అంటూ శశి అనంతపురం గంగమ్మ తల్లికి మంగళవారం రాయచోటి ఎమ్మెల్యే గడిగోడు శ్రీకాంత్ రెడ్డి తీమణి వారి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు.ఆలయ చైర్మన్ రెడ్డయ్య,ఈవో రవీందర్ రాజు లు వారికి అమ్మవారి దర్శనమును కల్పించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఆలయ మర్యాదలతో వారికి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,వైయస్సార్సీపి నాయకులు జయచంద్ర రెడ్డి,అన్నమయ్య జిల్లా వైయస్సార్సిపి మహిళ విభాగం ఉపాధ్యక్షురాలు కల్పన,సర్పంచ్ జనార్ధన్ రెడ్డి,వైయస్సార్సిపి నాయకులు మహిళలు పాల్గొన్నారు.

## బ్యాంకర్లు వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలను అధిగమించాలి

### - జిల్లా ఆర్థిక ప్రగతికి విరివిగా రుణాలివ్వాలి - కలెక్టర్

రాయచోటి, మార్చి 12, ప్రభాత వార్త : 2023-24 ఆర్థిక సంవత్సరంలో జిల్లా వార్షిక ప్రణాళికలను అధిగమించాలని జిల్లా ఆర్థిక ప్రగతికి విరివిగా రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ బ్యాకర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ అధ్యక్షతన బ్యాంకర్లతో జిల్లా సంప్రదింపుల కమిటి (డిసిసి) జిల్లా స్థాయి సమీక్ష కమిటి (డిఎల్ఆర్‌సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా 2023-24 సంవత్సరంలో మూడవ త్రైమాసికం డిసెంబర్ 31 నాటికి బ్యాంకులు సాధించిన ప్రగతిపై జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పి. వెంకటేశ్వరరెడ్డి కలెక్టర్‌కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాధాన్యత రంగాలు, ప్రభుత్వ పథకాల రుణాల మంజూరులో బ్యాంకర్లు తమ లక్ష్యాలను తప్పనిసరిగా అధిగమించాలన్నారు. 2023-24 వార్షిక రుణ ప్రణాళికలో డిసెంబర్ 31 మూడవ త్రైమాసికం చివరినాటికి జిల్లాలో మొత్తంగా రూ. 8636 కోట్లు లక్ష్యం కాగా, రూ. 10869 కోట్లు రుణాలు అందించి 126 శాతం ప్రగతి సాధించడం జరిగిందన్నారు. అలాగే వ్యవసాయ రంగంలో రూ. 6422 కోట్లు లక్ష్యం కాగా రూ. 7662 కోట్ల మేర



రైతులకు రుణాలు అందించి 119 శాతం ప్రాధాన్యత రంగంలో రూ. 7633 కోట్లు లక్ష్యం కాగా రూ. 8853 కోట్ల మేర రుణాలు అందించి 116 శాతం ప్రగతి సాధించడం జరిగిందన్నారు. అలాగే ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్‌లో భాగంగా 919 యూనిట్లకు లక్ష్యాన్ని మించి రూ. 15.39 కోట్ల మేర రుణాలు అందించారన్నారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు, ప్రోత్సహించడం కొరకు మూడవ త్రైమాసికం నాటికి 21686 సూక్ష్మ చిన్న మధ్య తరహా యూనిట్లకు రూ. 946 కోట్లు రుణాలు అందించారని పేర్కొన్నారు. అలాగే ఇతర ప్రాధాన్యత రంగాలలో 13090 యూనిట్లకు రూ. 244.67 కోట్లు, డిఆర్‌డిఎ మెప్మా శాఖల ఆధ్వర్యంలో గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని 13069 మహిళా సంఘాలకు రూ. 1.191.83 కోట్లు రుణాలు అందించడం జరిగిందన్నారు. మూడవ త్రైమాసికం ముగిసే నాటికి లక్ష్యాలను మించి రుణాలు అందించడంపై బ్యాంకర్లను కలెక్టర్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టి అమలు చేస్తున్న ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలకు బ్యాంకర్లు తమ వంతు తోడ్పాటు అందించి అధికంగా రుణాలు ఇవ్వాలన్నారు. వీధుల్లో చిరు వ్యాపారులు, చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి పెట్టుబడి కింద బ్యాంకుల ద్వారా రుణాలు ఇవ్వాలన్నారు. అలాగే వ్యవసాయంలో ఆరుగాలం శ్రమిస్తున్న కౌలు రైతులకు కూడా విరివిడా రుణాలు అందించి ఆదుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకర్లతో కలిసి 2024-25 పొటెన్షియల్ క్రెడిట్ ప్లాన్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ లీడ్ మేనేజర్ పి. వెంకటేశ్వరరెడ్డి, యూనియన్ సప్తగిరి బ్యాంకు ఆర్ఎంలు, కెఎస్ఎస్ శర్మ, బి. భాస్కర్, జిఎంవి ప్రసాద్, నాబార్డ్ ఎజిఎం విజయ్, విహారి, వివిధ బ్యాంకర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఎస్ఆర్ఐటీలో ప్రాంగణ ఎంపికలు

ప్రొద్దుటూరు క్రైం, మార్చి 12, ప్రభాతవార్త: సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాలలో చెన్నైకి చెందిన ప్రముఖ కంపెనీ వర్చ్యూల్ వారు హెచ్ఆర్ రిక్రూటర్ ఉద్యోగాల కోసం బీటెక్ చివరి సంవత్సరం మరియు ఎంబీఏ విద్యార్థులకు నిర్వహించిన ఇంటర్వ్యూల ఫలితాల్లో ఆయేషా, సుస్మిత, వవినయప్రతీక, కౌసల్య, కృష్ణచైతన్య, అలాగే 5 మంది ఎంబీఏ విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ డా.పాం దురంగన్ రవి తెలిపారు. వీరికి సంవత్సరానికి రూ.2.04 లక్షలు ప్యాకేజీ ఇవ్వడం జరుగుతుందని టీపీవో రఫీ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఛైర్మన్ బసిరెడ్డి రాజేశ్వరరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్‌రెడ్డి, కరస్పాండెంట్ వీర కల్యాణ్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డా.ఎ.వెంకటేశ్వరరెడ్డి, హెచ్‌ఓడీలు అభినందించారు.

### చలివేంద్రం ఏర్పాటు చేసిన సర్పంచ్

రామాపురం, మార్చి 12, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని అల్లా బకాష్ సన్స్ రైల్ మిల్ బస్టాప్ సమీపంలో అర్షద్ వెల్డింగ్ వర్క్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సరస్వతిపల్లి సర్పంచ్ మునీర్‌బాషా, మైనార్టీ నాయకులు మహబూబ్ బాషాలు మంగళవారం ప్రారంభోత్సవం చేశారు. చలివేంద్రం ఏర్పాటుపై స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### వైఎస్సార్‌జెండాను ఆవిష్కరించిన ఎంపిపి

పెద్దమండ్యం మార్చి 12 ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రేస్‌పార్టీ 14వావిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం వైసీపిపార్టీ జెండాను బస్టాండ్ మూడురోడ్లకూడలిలో ఎంపిపిపూర్ణచంద్రికారమేష్ ఆవిష్కరించారు. పార్టీఆవిర్భవించి14 సంవత్సరాలుగడుస్తుందని జగన్‌న్యాయకత్వం వర్ధిల్లాలని. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పెద్దిరెడ్డిమిథున్‌రెడ్డి, ద్వారకనాథరెడ్డిల న్యాకత్వం వర్ధిల్లాలని నినాదాలుచేశారు. అనంతరంస్వీట్లుపంచారు. ఈకార్యక్రమంలోసర్పంచులు విశ్వనాధ, చాంద్‌బాషా, నజీం‌అహమ్మద్, చిన్నప్ప, ఎంపిటీసిలుజయరాం, రామిరెడ్డికోసూరిరామక్రిష్ణా, కేశవ, వెంకటేష్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### వాలింటీర్లు ప్రజలకు యుద్ద ప్రాతిపదికన సేవలు అందించాలి : ఎంపీపీ

వీరబల్లి, మార్చి12,ప్రభాత వార్త :



మండలంలో పనిచేస్తున్న వాలంటీర్లు యుద్ద ప్రాతిపదికన ప్రజలకు సేవలు అందించాలని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వాలింటీర్లకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలింటీర్స్ వ్యవస్థను తీసుకువచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వాలంటరీ వ్యవస్థ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నారని తెలిపారు. నేటికీ మీ మీదనే నమ్మకం పెట్టుకొని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. ఆయన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి వాలంటీర్ తమకు కేటాయించిన 50 కుటుంబాల ప్రజలకు సేవలు అందించాలని అన్నారు. ఇప్పటి నుండైనా తమ విదులను సక్రమంగా నిర్వహించి ప్రభుత్వ పథకాలను గురించి వివరంచమే కాకుండా ప్రభుత్వం నుండి ఎంత లబ్ది పొందించి కూడా వారికి గుర్తు చేయాలన్నారు. ఎన్నికల సమరం దగ్గర కావడంతో యుద్ద ప్రాదివదినక సైనికుల్లా యుద్దానికి సిద్దం కావాలన్నారు. ఈ కార్యక్రమమంలో ఎంపీడీఓ రామచంద్రా రెడ్డి, వంగిమళ్ల వైసిపి నాయకుడు జయచంద్రారెడ్డి, రవి, వాలంటీర్లు సచివాలన సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## మీరు గలాటాలు చేసుకొని మా ఎమ్మెల్యేని విమర్శించడం తగదు



కమలాపురం, మార్చి 12, ప్రభాతవార్త: కమలాపురం మండలం పెద్దచెప్పలి గ్రామంలో జరిగిన తెదేపాకు చెందిన పుత్తా నరసింహారెడ్డి మంరియు సాయినాథ్‌శర్మ వర్గీయుల మధ్య జరిగిన గలాటాలో తెదేపా వారు మా ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఫ్యాక్షనిజాన్ని ప్రోత్సహిస్తున్నారని ప్రకటనలు ఇవ్వడం చాలా విడ్డూరంగా ఉందని వైసీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి మండిపడ్డారు. కమలాపురం నుంచి మోటారు బైకులో జమ్మాపురం పోతుంటే దారిలో కాపు కాచి సర్పంచ్‌ని చావు దెబ్బలు కొట్టారు. ఆయన కడప రిమ్స్‌లో చికిత్స పొందుతుంటే మా పార్టీ సర్పంచ్ కాబట్టి మా ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డిని పరామర్శించడం మా ధర్మం. కానీ తెదేపా వారు మా నాయకులపై నిందలు వేయడం నీతిమాలిన చర్య అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### నూతన సచివాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే చింతల



కలికిరి, మార్చి 12, ప్రభాతవార్త: మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో ఉపాధి హామీ పథకం నిధులతో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రారంభించారు. సచివాలయ భవనాన్ని ఉపాధి పనుల నిధులతో రూ.35లక్షలతో నిర్మించారు. దీంతో కాంట్రాక్టరు జి.రామచంద్ర సచివాలయ భవన నిర్మాణం పూర్తి చేశాడు. అదే విధంగా రూ.25లక్షల వ్యయంతో రైతు భరోసా కేంద్రం పనులు పూర్తి చేయడం జరిగింది. సోమవారం సచివాలయ భవనాన్ని, రైతు భరోసా కేంద్రాన్నిఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు అన్ని రకాలుగా ప్రభుత్వ సేవలు దక్కేందుకు సచివాలయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, కలికిరి మండలం ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, వైసీపీ నాయకులు మద్దిరాళ్ల మల్లికార్జున, బాబురెడ్డి, ఎ.రామకృష్ణ, కలికిరి మండలం వైసీపీ కన్వీనర్ చింతల రమేష్‌కుమార్‌రెడ్డి, నాయకులు ఎల్.ప్రభాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, రామచంద్ర, స్థల దాత రుద్రయ్య దేవర, ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలు అందాలంటే తెదేపాను గెలిపించండి

#### - నల్లారి తనూజారెడ్డి



కలికిరి, మార్చి 12, ప్రభాతవార్త: రాష్ట్రంలో మహిళలకు, అన్ని వర్గాల ప్రజలకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలంటే జరగబోయే ఎన్నికల్లో తెదేపాను గెలిపించాలని పీలేరు నియోజకవర్గం తెదేపా అభ్యర్థి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సతీమణి నల్లారి తనూజారెడ్డి అన్నారు. సాయంత్రం కలికిరి శ్రీయల్లమ్మ దేవత ఆలయం నుంచి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి తెదేపా ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించి కరపత్రాలు పంపిణీ చేశారు. జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తన భర్త నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టీడీపీ పార్లమెంటు రజక సంఘం కన్వీనర్ జ్ఞానమూర్తి, మర్రికుంటపల్లె పంచాయతీ టీడీపీ నాయకులు మహేష్, చెన్నబసవ, కలికిరి మండలం జడ్పీటీసీ మాలతి, మాజీ సర్పంచ్ అంజమ్మ, పత్తేగడ పంచాయతీ సర్పంచ్ రెడ్డమ్మ, అధిక సంఖ్యలో మహిళా నాయకురాలు రోజా, మహిళా కార్యకర్తలు, కార్యకర్తలు రాంబాబు, మైనార్టీ సీనియర్ నాయకులు ముస్తఫా హజరత్ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా వైకాపా 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పులివెందుల రూరల్, మార్చి 12, ప్రభాతవార్త : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడి నేటికి 14వసంతాలు పూర్తి అయిన సందర ంగా పులివెందుల పట్టనంలోని వైఎస్ ఆర్‌సీపీ కార్యాలయం వద్ద మంగళవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేకు కత్తిరించి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వైస్‌చైర్మన్ హాఫీజ్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లు కిషోర్, డేనియల్, లక్ష్మీభార్గవి, కాంతమ్మ, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, సంపత్, వైకాపా నాకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం వైఎస్ఆర్‌సీపీ జెండాను ఎగురవేసి సంబరాలు జరిపారు.

### ప్రభుత్వ ఖాజీగా మాలిక్

మదనపల్లెక్రైం, మార్చి 12 ప్రభాతవార్త :



తంబళ్ళపల్లె నియోజకవర్గంలోని తంబళ్ళపల్లె, కురబలకోట, పెద్దమండ్యం మండలాలకు ప్రభుత్వ ఖాజీగా నాగూర్ మాలిక్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి స్వగృహంలో నియామకపు ఉత్తర్వులను కురబలకోటకు చెందిన జామీయా మసీదు పేష్‌మామ్ నాగూర్‌మాలిక్‌లు అందుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో నమ్మకంతో నాపై విశ్వాసం ఉంచి ఖాజీగా నియమించినందుకు ఎంపి, ఎమ్మెల్యేల నమ్మకాన్ని వమ్ము చేయకుండా బాధ్యతలను నిర్వహిస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసానిచంద్రశేఖర్‌రెడ్డి, కోఆప్షన్‌మెంబర్ ఎరసానుల్లా ముస్తాక్, అహమ్మద్, అబ్దుల్, బషీర్, కురబలకోట, అంగళ్ళు, మొలకవారిపల్లె గ్రామానికి చెందిన ఇమామ్‌లు, మౌజన్లు పాల్గొన్నారు.

### జపాన్ యూనివర్శిటిని సందర్శించిన శ్రీకాంత్

మదనపల్లెక్రైం, మార్చి 12 ప్రభాతవార్త :



జపాన్‌లోని గకూషూయూన్ విశ్వవిద్యాలయాన్ని మిట్స్ కళాశాలకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీకాంత్ బొంతల సందర్శించారు. ఇండియా, ఇండోనేషియా, ఆసియా దేశాల్లో సాధించిన విజయాల స్థాయి సమయశ్రేణి, విశ్లేషణ, వాటితో పోల్చడం అనే అంశాలపై పరిశోదనల నిమిత్తం జరనిగిన ఫ్యాకల్టి రిసర్చ్ కొలాబినేషన్ సమావేశంలో ఆయన పాల్గొని చర్చించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఆయనను కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఈడి కీర్తినాదేళ్ల, ప్రిన్సిపాల్, ఇంటర్‌నేషనల్ రిలేషన్స్ డీన్ శ్రీమంతుబసు తదితరులు అభినందించారు.

## మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్

మదనపల్లె, మార్చి 12 ప్రభాతవార్త :



మహిళల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహాన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నాలగవ విడత వైఎస్ఆర్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ధ్యేయంతో వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఆర్థికంగానే కాకుండా రాజకీయంగా కూడా 50శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పించారన్నారు. ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందినపుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను ఆదరించి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. 6225మంది అక్కాచెల్లెమ్మలకు వైఎస్ఆర్ చేయూత చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌అజాం, ఎంపిపి వెలుగు రెడ్డమ్మచంద్రా, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు, ఎంపిటిసిలు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎలక్టోరల్ బాండ్లు స్వాగతిస్తున్నాం

### సిపిఐ జిల్లా కార్యదర్శి నరసింహులు



మదనపల్లె, మార్చి 12 ప్రభాతవార్త : ఎలక్టోరల్ బాండ్లును రద్దు చేయాలనే సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి పిఎల్.నరసింహులు తెలిపారు. మంగళవారం ఎస్టీయూ కార్యాలయంలో నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2017-18 ఆర్థిక సంవత్సరంలో బిజెపి తీసుకువచ్చిన ఈ ఎలక్టోరల్ బాండ్ల విధానం రాజ్యాంగానికి విరుద్దమన్నారు. ఈ విధానం వల్ల ఆర్థిక వ్యవస్థకు పూర్తిగా నష్టం కలుగుతుందన్నారు. ఈ బాండ్లు కొన్నవారికి ప్రభుత్వానికి కట్టేపన్నులో కూడా రాయితీ ఇవ్వడం జరుగుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం దేశ ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తు పార్టీకి ఆర్థిక ప్రయోజనం చేకూరిందన్నారు. బిజెపి ప్రతి నిర్ణయం వెనుక కార్పోరేట్ ప్రయోజనాలు లేదా రాజకీయ ప్రయోజనాలతో ప్రజల ప్రయోజనాలు ఉంటాయన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల దేశంలో ప్రజాస్వామ్యంపై నమ్మకం కలుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు క్రిష్ణప్ప, సాంబ, నియోజకవర్గ కార్యదర్శి కె.మురళి, కార్యవర్గ సభ్యులు సూరి, దేవ తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మహిళా దినోత్సవ కార్యక్రమం



రామసముద్రం, మార్చి 12 ప్రభాతవార్త : రామసముద్రం మండలంలోని అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాశాఖ అధికారిని హేమలత అధ్యక్షతన జరిగింది. రామసముద్రం ఉన్నత పాఠశాల హెచ్ఎం చిట్టిబాబు, ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడియాల మురళీ, ఎస్టీయూ మండల అధ్యక్షులు అయూబ్‌ఖాన్‌లు మాట్లాడుతూ మహిళల గొప్పతనాన్ని వివరించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ ఒక వైపు ఉద్యోగ బాధ్యతలు మరోవైపు కుటుంబ బాధ్యతలు మోస్తూ ముందుకు వెలుతున్నట్లు తెలిపారు. ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి రమాదేవి, యూటిఎఫ్ నాయకురాలు హేమలతలు మాట్లాడుతూ అభ్యుదయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లోనూ ముందుకు వెళ్ళినపుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అదే విధంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు సురేష్, శంకర్, నరసింహులు మహీధర్‌రావు, శివశంకర్, అనీల్‌కుమార్, మహిళా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ముస్లింలకు రంజాన్‌మాసం ప్రారంభోత్సవ శుభాకాంక్షలు

#### నియోజకవర్గ సమన్వయకర్త నిస్సార్‌అహ్మద్

రామసముద్రం, మార్చి 12 ప్రభాతవార్త :



మండలంలోని ముస్లిం సోదర సోదరీ మణులకు రంజాన్ మాసం ప్రారంభోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాస ప్రార్థనలు భక్తి శ్రద్దలతో నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. మతసామరస్యానికి ప్రతీక రంజాన్ అని మానవ సమాజానికి సత్యమర్గాన్ని ప్రబోదించే ఖురాన్‌లోని తొలి సూత్రాలను మహమ్మద్ ప్రవక్త వెల్లడించిన పవిత్రమాసం రంజాన్ అన్నారు. మానవ జాతికి వెలుగును, జ్ఞాన కాంతిని ప్రసాదించే దివ్యజ్యోతి రంజాన్ మాసంలో అవతరించిన కారణంగా దీనికి ఇంతటి గౌవరం, ఘనత పవిత్రత ప్రాప్తమయ్యాయన్నారు.

### మహిళా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

#### వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్



రామసముద్రం, మార్చి 12 ప్రభాతవార్త : మహిళల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ తెలిపారు. మంగళవారం లక్ష్మీజనార్ధనస్వామి ఆలయ ప్రాంగణంలో నాలగవ విడత వైఎస్ఆర్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన నిస్సార్‌అహ్మద్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ధ్యేయంతో వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఆర్థికంగానే కాకుండా రాజకీయంగా కూడా 50శాతం రిజర్వేషన్లు మహిళలకు కల్పించారన్నారు. ప్రతి మహిళా ఆర్థికంగా అభివృద్ధి చెందినపుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వం మంజూరు చేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. వచ్చే ఎన్నికల్లో వైకాపాను ఆదరించి మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలన్నారు. అక్కాచెల్లెమ్మలకు వైఎస్ఆర్ చేయూత చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుసుమకుమారి, రామచంద్రారెడ్డి, కేశవరెడ్డి, కొండూరు క్రిష్టారెడ్డి, నందకిశోర్‌రెడ్డి, సచివాలయ అధ్యక్షులు ప్రకాష్, ఆనంద, రాధారెడ్డి, రవీంద్రనాథ్, రమణారెడ్డి, ఎంపిటిసి మస్తాన్, తిమ్మయ్య, షంషీర్, లోకనాథంస్వామి, ఉదయశంకర్‌రెడ్డి, రెడ్డివీరేగౌడు, భాస్కర్, అంబరీస్, కేశవ, శివ అధికారులు ఎంపిడిఓ నారాయణస్వామి, ఏపిఓ సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

### పుత్తావాండ్లపల్లెలో ఘనంగా గంగమ్మ జాతర

#### గంగమ్మ జాతరకు తరలివెళ్లిన కుంకుమ బండి

వీరబల్లి, మార్చి12,ప్రభాత వార్త :



మండలంలోని పుత్తావాండ్లపల్లిలో సోమవారం రాత్రి ఘనంగా గంగమ్మ జాతరను నిర్వహించారు. ఈ కార్యక్రమమంలో బాగంగా అమ్మవారికి బోనాలు పట్టి మూగజీవులను భలి ఇచ్చారు. అమ్మవారికి మ్రొక్కుబడులను తీర్చుకున్నారు. ఎన్నో శతాబ్దాల పూర్వ కాలం నుండి పుత్తావాండ్లపల్లి నుండి లక్కిరెడ్డిపల్లె గంగమ్మ జాతరకు కుంకుమ బండి (రథం) ని తీసుకెళ్లేవారు గ్రామస్థులు స్థానిక నాయకులు ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఈ కుంకుబ బండిని భక్తి శ్రద్దలతో తప్పెట్లు తాళాలతో తీసుకువ వెళ్లడం ఆనవాయితీగా వస్తున్నది. స్థానిక నాయకుల సహాయ సహకారాతో ఈ గంగమ్మ జాతం నునిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు భక్తులు తరలివచ్చారు.

### ప్రతి లబ్దిదారుకు ఇళ్ళ పట్టాలు పంపిణీ

#### సర్పంచ్ డి. జమీర్‌అలీఖాన్



గుర్రంకొండ, మార్చి 12, ప్రభాతవార్త లబ్దిదారుల ఇళ్ళ పట్టాలను మంగళవారం గుర్రంకొండ సర్పంచ్ డి. జమీర్‌అలీఖాన్ సచివాలయంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ సంధర్భంగా జమీర్‌అలీఖాన్, ఎంపిటిసి ఖధీర్‌లు మాట్లాడుతూ గతంలో ఇళ్ళు అంటే అంత విలువ లేకుండ వుండేది. అయితే మన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డివచ్చిన తరువాత ఇళ్ళు కూడా ఇంటి యజమానికి ఇంటి శాశ్వత హక్కు కల్పించడం జరిగింది. ఇంతకు ముందు ఏ ప్రభుత్వానికి ఇంత మంచి ఆలోచన రాలేదని అన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడే విదంగా నిర్ణయాలు తీసుకొ ంటున్నట్లు తెలిపారు.. మహిళలకు జగన్‌మోహన్‌రెడ్డి ఎప్పుడూ తోడు వుంటాడని అన్నారు. పట్టాదారు లందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్వో మురళి, పంచాయితీ సెక్రటరీ విశ్వనాద్ ,మణికుమార్, బాబు, బ్రదర్స్ మురాషావలి, సోనీ సైదుల్లా, గౌస్‌మోదీ తదితరులు పాల్గొన్నారు.

### వితంతువు మహిళకు అందని పింఛను,ఇంటి జాగ

#### ఇల్లు లేక పాత మిద్దెలో నివాసం

#### అధికారులు స్పందించి ఆదుకోవాలని వినతి,

#### ఫోటో:బాధితురాలు ముద్దంశెట్టి లక్ష్మీదేవి,



మైదుకూరు రూరల్,మార్చి 12,ప్రభాతవార్త: కడప జిల్లా మైదుకూరు మండలంలోని విశ్వనాధపురం పంచాయతీ విశ్వనాధపురం గ్రామంలో నివాసం ఉండే ముద్దంశెట్టి లక్ష్మీదేవికి వితంతువు పింఛను ఇప్పించాలని తెలియజేసుకుంటూగతంలో ముద్దంశెట్టి లక్ష్మీదేవి భర్త ముద్దంశెట్టి సుబ్బరాయుడు గత 30 సంవత్సరాల క్రితం క్యాన్సర్ వ్యాధితో మరణించారు. అప్పుడు ప్రభుత్వ హయాంలో ఆమెకు వితంతు పింఛను నెలకు 70 రూపాయలతో మొదలుకొని నిరంతరాయంగా పింఛను అందుతూ వచ్చింది అయితే ఆమె జీవన విధానం ఆర్థికంగా ఇబ్బందులు ఉండగా మధ్యలో జీవనం కోసం బయటపనికి వెళ్లి మళ్లీ సొంత గ్రామం విశ్వనాధపురానికి రావడం జరిగింది. ఈ మధ్యలో పింఛను ఆగిపోవడంతో అధికారుల దగ్గరికి వెళ్లి అయ్యా నాకు ఇంతకముందు పింఛను వచ్చేది బతుకుదెరువు కోసం నేను బయట జీవనం కోసం వెళ్లి రావడంతో పింఛను నిలుపుదల చేశారు. దయవుంచి నాకు మరల పింఛను ఇవ్వాలని వేడుకున్నారు. ముద్దంశెట్టి లక్ష్మీదేవి రోజువారిగా కూలికి పోతూ జీవనం సాగిస్తు ఉంది. అయితే ఆరోగ్యరీత కొంత ఇబ్బందిగా ఉండడంతో ప్రభుత్వ పింఛను అందితే జీవనం సాగుతుందని ఆమె ఆవేదన అందువల్ల గ్రామ సచివాలయంలో సంప్రదించగా న్యాయం జరగలేదని. మండల స్థాయి అధికారులు, జిల్లా కలెక్టర్ సహృదయంతో స్పందించి నాకు వితంతువు పింఛను పునర్దించగలరని ఆశిస్తూ వేడుకుంటుంది.

### అల్లా ఆశిస్సులతో అందరూ బాగుండాలి - బేపారి

రాయచోటి, మార్చి 12, ప్రభాత వార్త :



అల్లా యొక్క చల్లని దీవెనలతో ప్రతి ఒక్కరు బాగుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని అన్నమయ్య జిల్లా వైసిపి విభాగం మైనార్టీ అధ్యక్షులు బేపారి మహమ్మద్ ఖాన్ అన్నారు. అన్నమయ్య జిల్లా ముస్లీంమైనార్టీలకురంజాన్‌శుభాకాంక్షలు తెలియ ఁజేశార ు. నేటి నుండి ప్రారంభం కానున్న ఈ పవిత్రమైన రంజాన్ మాసంలో నిర్వహించే ఉపవాస దీక్షలు, దైవ ప్రార్థనలతో సామరస్యం, ఆనందం వెల్లివిరి యాలని, ముస్లీం మైనార్టీ సోదరులు రంజాన్ మాసాన్ని సుఖ సంతోషాలతో నిర్వహించుకోవాలని కోరారు.

### ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహిస్తాం



కమలాపురం, మార్చి 12, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు కమలాపురం మూడు రోడ్ల కూడలి నుంచి గ్రామ చావిడి వరకు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై హృషికేశ్వర్‌రెడ్డి, కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కమలాపురం నియోజకవర్గంలోని అన్ని సమస్యాత్మక గ్రామాల్లో ఓటర్లు స్వచ్ఛందంగా తమ ఓటును స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేందుకు వారికి మనోధైర్యాన్ని నింపేందుకు కేంద్ర బలగాలైన పోలీసులతో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండంట్ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

### ఏపీఎన్ఆర్టీఎస్ చేసిన మేలు జీవితంలో మరచిపోలేనివి..



కడప కార్పొరేషన్, మార్చి 12, ప్రభాతవార్త: పప్పు పద్మ రెండేళ్ల క్రితం జీవనోపాధి నిమిత్తం హౌస్ మెయిడ్‌గా కువైట్‌కు వెళ్లడం జరిగిందని, ముగ్గురు కుమారుల ఉజ్వల భవిష్యత్తు కోసం కష్టం ఉన్నా భరిస్తూ పని చేసుకుంటూ ఉండేదని ఏపీఎన్ఆర్టీఎస్ డైరెక్టర్ ఇలియాస్ పేర్కొన్నారు. ఆమె చిన్న కుమారుడు తరుణ్ ఆత్మహత్య యత్నం చేయడంతో కుమారుడిని చూడడానికి స్వదేశానికి వెళ్లేందుకు తన కువైటీని అడిగితే వారు తనను పంపడానికి నిరాకరించారు. ఈ విషయం గల్ఫ్ కోకన్వీనర్ గోవిందు నాగరాజు దృష్టికి తీసుకెళ్లగానే వెంటనే స్పందించి ఏపీఎన్ఆర్టీఎస్ రీజనల్ కోఆర్డినేటర్ నాయిని మహేశ్వరరెడ్డికి విషయం వివరించారు. భారత రాయభార కార్యాలయం అధికారులతో మాట్లాడి సంబంధిత పేపర్ వర్క్ పనులు పూర్తి చేశారు. పాస్‌పోర్టు పప్పు పద్మకు ఇవ్వాల్సిందిగా ఎంబసీ అధికారులు స్పాన్సర్‌ను కోరడంతో వారు ఆమెకు ఇచ్చారు. అలాగే విమాన టికెట్‌తో పాటు దారి ఖర్చుల కూడా ఇచ్చారని తెలిపారు. ఏపీఎన్ఆర్టీఎస్ ద్వారా ప్రవాసాంధ్రులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, అధ్యక్షులు మేడపాటి ఎస్.వెంకట్, సీఈఓ పి.హేమలత, డైరెక్టర్ ఇలియాస్, వైకాపా కువైట్ కన్వీనర్ ముమ్మడి బాలిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇండియా వెళ్లేందుకు అన్ని విధాలా సహకరించిన నాయిని మహేశ్వరరెడ్డి, భారత రాయబార కార్యాలయం అధికారులకు, గోవిందు నాగరాజు ధన్యవాదాలు తెలిపారు.

# కుక్కల దాడిలో 10 గొర్రెలు మృతి

## - 10 గొర్రెలకు తీవ్ర గాయాలు



రామాపురం, మార్చి 12, ప్రభాతవార్త: మండలంలోని శుద్ధమల్ల పంచాయతీ తూపల్లిలో మంగళవారం తెల్లవారుజామున గొర్రెల మందపై ఒకుక్కలు దాడి చేసి 10 గొర్రెలను అక్కడికక్కడే మృతి చెందగా మరో 10 గొర్రెలకు తీవ్ర గాయాలు అయినట్లు గొర్రెల యజమాని వెంకటరమణ తెలిపారు. బాధితుడు వెంకటరమణ మాట్లాడుతూ భూమి ఉన్న పంటలు సరిగా పండకపోవడంతో తానఉ కుటుంబ పోషణ కోసం అప్పు చేసుకొని గొర్రెలను పెంచుకుంటున్నారన్నారు. ఇంటి సమీపంలోని గొర్రెల మంద చుట్టూ కంచెను ఏర్పాటు చేశామని అందులో గొర్రెలు రాత్రి పూట అక్కడే ఉంటాయని మంగళవారం తెల్లవారుజామున ఒక్క సారిగా కుక్కలు గొర్రెల మందపై దాడి చేసి తమ 10 గొర్రెలు మృతి చెందగా మరో 10 గొర్రెలు తీవ్ర గాయాలు చేసినట్లు బాధితుడు తెలిపారు. గాయపడిన గొర్రెలకు చికిత్స చేయించామన్నారు. గొర్రెల యజమాని ఇన్సూరెన్స్ చేయించుకొని ఉంటే ప్రభుత్వం నుంచి డబ్బు వచ్చేది డా.మహేష్ తెలిపారు. బాధితుడు తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు

## ప్రజా సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం

## - ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి



తంబళ్లపల్లె, మార్చి 12, ప్రభాతవార్త: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని గుండ్లపల్లిలో ఆయుష్మాన్ భవ క్లినిక్ భవనాన్ని ఆయన లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గంవలోని ఆరు మండలాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అందించినట్లు చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధిలో ముఖ్యమంత్రి జగన్‌తో పాటు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిల సహకారం మరువలేనిదన్నారు. ప్రతి నిరుపేద గడపలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు తాండవిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మౌలాలి, ఎంపీపీ అనసూయ నారాయణరెడ్డి, వైకాపా మండల అధ్యక్షుడు రేపన చౌడేశ్వర, వైకాపా యూత్ లీడర్ ఎర్రగుంట్లపల్లి శివారెడ్డి, వాటర్‌షెడ్ ఛైర్మన్ పెద్దశేఖర్‌రెడ్డి, సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకుడు ఎరుకలరెడ్డి, అప్పనాయుడు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ఆనంద్‌కుమార్, మండల డాక్టర్ మునికుమార్, అధికారులు, వైద్యసిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్‌పార్టీ 14 అవిర్బావ వేడుకలు,

మైదుకూరు మార్చి 12, ప్రభాతవార్త : వైయస్సార్ కాంగ్రేస్ పార్టీ 13వ వసంతం ముగించకొని 14వ వసంతంలోకిఅడుగు పెడుతున్న సందర్భంగా మంగళవారం ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగర వేసి అవిర్బావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరము ఎమ్మెల్యే మాట్లాడుతూ మూడు రంగుల వైసిపి జెండాను పేదోడి భవిష్యత్తును మార్చడానికి భారమను కొకుండా 13సంవత్సరములు మోసి తమగుండెగా మార్చుకున్న ప్రతీ కార్యకర్తకు, అభిమానులకు, నాయకులకు అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గసమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, మార్కెట్ యార్డు ఛైర్మెన్ శ్రీమన్నారాయనరెడ్డి, కె.సి.లింగన్న, జ్యేష్టాది రవి, షరీఫ్, రఘురామయ్య, రమేష్ రెడ్డి తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

## జగన్ పాలనలో మేలు జరిగి ఉంటేనే వైసీపీని ఆశీర్వదించండి

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



ప్రొద్దుటూరు, మార్చి 12, ప్రభాతవార్త: రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన అనేక సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు మీరు చేకూరిందని భావిస్తే రాబోయే ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టీకి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని 33వ వార్డులో నిర్వహించిన ఎన్నికలప్రచారంలో ఎమ్మెల్యేతో పాటు ఆయన సతీమణి రాచమల్లు రమాదేవి కుమారుడు రాచమల్లు రాఘవేంద్రా రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా గడప గడపకు వెల్లి ఫ్యాను గుర్తుకు ఓటేసి వైఎస్ఆర్ కాంగ్రేస్ పార్టినిగెలిపించాలని ప్రజలను అభ్యర్ధించారు. ఈ సంధర్భంగా మీడియాతో మాట్లాడుతూ 33వ వార్డులో 50శాతం ముస్లిం సోదరులు ఉన్నారని, రంజాన్ మాసం ప్రారంభం సంధర్భంగా వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవినాగరాజు, వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శిపోరెడ్డి నరసింహారెడ్డి, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అధారిటి సభ్యులు కాకర్ల నాగేశారెడ్డి, వైసీపీ నాయకులు అగ్గారపు శ్రీనివాసులు, రాక్సన్ రాఘవరెడ్డి మరియు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐసిడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవాలు



చిట్వేలి, మార్చి 12, ప్రభాతవార్త: పౌష్టికాహార పక్షోత్సవాల్లో భాగంగా చిట్వేలి మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలలో పూర్వ ప్రాథమిక విద్యపై మంగళవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎన్.ఉప్పరపల్లిలో గ్రేడ్-1 సూపర్‌వైజర్ వసుందరమ్మ, మైలపల్లి ఏడబ్ల్యూలో గ్రేడ్-2 సూపర్‌వైజరు సురేఖారాణిలు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తల్లి పిల్లల సంక్షేమమే లక్ష్యంగా ఐసిడీఎస్ పనిచేస్తోందన్నారు. తల్లి గర్భిణీగా మూడో నెల మొదలు వెయ్యి రోజులు పాటు ఇరువురి సంరక్షణ బాధ్యత మాదేనన్నారు. అమ్మఒడి తరువాత ఐదు సంవత్సరాలతో పాటు పిల్లల మానసిక ఎదుగుదల, శారీరక, ఆరోగ్య సంరక్షణ మరియు విద్యకు పునాదులు వేయడంలో ఐసిడీఎస్ ముఖ్య పాత్ర పోషిస్తుందన్నారు. ప్రభుత్వం ఐసిడీఎస్ ఆవశ్యకతలను గుర్తించి ఐసిడీఎస్ సెంటర్లను ప్రీ ప్రైమరీ స్కూల్‌గా మార్చే ఆలోచన చేస్తుందన్నారు. పిల్లల భావితరాల భవిష్యత్తుకు ఐసిడీఎస్ కేంద్రాలు పునాదులుగా తల్లిదండ్రులు గుర్తించి పిల్లలను క్రమం తప్పక ఐసిడీఎస్ కేంద్రాలకు పంపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు ప్రభావతి, లక్ష్మీదేవి, పులి మస్తానమ్మ, హెల్పర్ లక్ష్మీదేవి, బుజ్జమ్మ, మరియు తల్లిదండ్రులు, పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధం

### - ఎన్నికల మేనిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్లాలి - మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటిటౌన్, మార్చి 12, ప్రభాత వార్త :

రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మంగళవారం రాయచోటి పట్టణం 11, 12 వార్డులలో ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ వైసిసి ప్రభుత్వానికి కాలం చెల్లిందని, తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం వస్తుందని తెలిపారు. మాజీ కౌన్సిలర్ రామ్మోహన్‌రరెడ్డి ఆధ్వర్యంలో 70 కుటుంబాలు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరందరికీ రాంప్రసాద్‌రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యకర్తలకు అన్ని వేళలా అండగా ఉంటానని వారికి భరోసా ఇచ్చారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని, గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రచారంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు, మహిళలు పలు చోట్ల రాంప్రసాద్‌రెడ్డికి హారతి పట్టారు. రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా జనసేన, బిజెపి, టిడిపి పార్టీలు కలవడం జరిగిందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీగా అభిమానులు పాల్గొన్నారు.

#### నిరుద్యోగ సమస్య రూపుమాపడానికి కృషి చేస్తా

రాయచోటి నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య రూపుమాపడానికి తన వంతు శాయశక్తులా కృషి చేస్తానని మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఓటర్లకు, యువతకు, నిరుద్యోగులకు హామీ ఇచ్చారు. వైసిపి పట్ల ప్రజల్లో వ్యతిరేకత పవనాలు వీస్తున్నాయని, తెలుగుదేశం పార్టీకి పడుతున్నారని చెప్పారు. వైసిపిలో జరిగిన అవినీతి అక్రమాలు ధరల పెరుగుదల వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లారు.

#### నారాయణ కుటుంబానికి లక్ష విరాళం

రాయచోటి పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ బిసి నాయకుడు నారాయణ రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది. ఆ కుటుంబానికి మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా లక్ష రూపాయలు విరాళాన్ని రాంప్రసాద్‌రెడ్డి నారాయణ సతీమణికి అందజేశారు. రాబోయే కాలంలో వారి కుటుంబాన్ని అన్ని వేళలా ఆదుకుంటానని ఆయన భరోసా ఇచ్చారు.

## ఈశ్వరిదేవి మఠంలో బహిరంగ వేలం పాట

బ్రహ్మంగారిమఠం, మార్చి 12 ప్రభాతవార్త : జగన్మాత శ్రీ ఈశ్వరిదేవి అమ్మవారి సన్నిధిలో ఏడాదిపాటు వివిధ రకాల హక్కునకు గాను శ్రీ వీర కుమార్ స్వాముల వారి ఆధ్వర్యంలో 13వ తేది బుధవారం మధ్యాహ్నం బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు మఠం కార్యనిర్వాహణాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## తృతీయ బహుమతి పొందిన విద్యార్థినిలను అభినందించిన పాఠశాల సిబ్బంది

బ్రహ్మంగారిమఠం, మార్చి 12 ప్రభాతవార్త : మండల కేంద్రంలో ఉన్న శ్రీ గోవిందమాంబ పాఠశాలలో 9వ తరగతి చదుతున్న కె. గురు పవిత్ర, కె.జ్యోత్స్న అనే విద్యార్థిలకు ఏపీ ఈఎండీపి ఆధ్వర్యంలో ఎచ్చి కొబ్బరితో కొబ్బరినూనె తయారు చేయు ప్రాజెక్టుపై నిర్వహించిన జిల్లా పోటీలలో తృతీ బహుమతి పొందడం అభినందనీయమని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మలాదేవి తో పాటు తెలుగు పండితులు లెక్కల కొండారెడ్డి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాగితాల పెంట, బాలికల పాఠశాలలో ఏపీ ఈఎండిపి ఆధ్వర్యంలో నిర్వహించిన పచ్చి కొబ్బరితో కొబ్బరి నూనె తయారీ ప్రాజెక్టుపై బి.మఠం బాలికల పాఠశాల నుంచి ఇద్దరు విద్యార్థులు తృతీయ బహుమతికి ఎంపిక కావడం పట్ల గైడ్ టీచర్ మంజుల వాణితో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## రూ.20వేలు ఆర్థిక సాయం చేసిన ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్



ఓబులవారిపల్లె, మార్చి 12, ప్రభాతవార్త: ఓబులవారిపల్లె మండలం సిబ్యాల సుబ్రమణ్యం రాజు కంటి ఆపరేషన్‌కు రూ.20వేలు అవసరం కావడంతో ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మీ చేతుల మీదుగా మంగళవారం రూ.20 వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబిలి ప్రసాద్, విజయ సాయి, శివశంకర్‌రెడ్డి, ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థికాబివృద్దే కాంగ్రెస్ ధ్యేయం



పోరుమామిళ్ల, మార్చి 12 ప్రభాతవార్త :

మహిళల ఆర్థికాబివృద్దే కాంగ్రెస్ ద్యేయమని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి విజయజ్యోతి అన్నారు. మంగళవారం పోరుమామిళ్ల పట్టణంలోని గిరినగర్ కాలనీలో ఇందిరమ్మ అభయ పథకాలను ప్రజలకు తెలియపరచడం జరిగింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేద ఆడబిడ్డల కోసం ఇందిరమ్మ పథకాన్ని అమలు చేయడంతో పాటు రాష్ట్రంలోని పేద ఆడబ్డిలకు ప్రతి నెలా 5వేలు ఇచ్చేలా యాప్‌లో వివరాలు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ పథకం అమలు కావాలంటే కాంగ్రెస్‌ను గెలిపించుకో వాలన్నారు.

## అన్నివర్గాల సంక్షేమమే వైఎస్ఆర్‌సీపీ ధ్యేయం

వేంపల్లె, మార్చి 12, ప్రభాతవార్త : రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల సంక్షేమమే వైఎస్ఆర్‌సీపీ ధ్యేయమని వేంపల్లె మండల వైఎస్ఆర్‌సీపీ కన్వీనరు కె. చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు అన్నారు. మంగళవారం వైఎస ఆర్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేకు కట్ చేసి అందరికీ పంచిపెఆట్టరు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు, పేద ప్రజల అభ్యున్నతి కోసం వైఎస్ఆర్‌సీపీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించినట్లు చెప్పారు. పేదల సంక్షేమానికి నవరత్నాలు పథకాల ద్వారా సంక్షేమ పాలన అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ హజ్ కమిటి డైరెక్టరు మునీర్, ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టరు సబ్బీర్, యూత్ కన్వీనరు రవిశంకర్‌గౌడ్, మాజీ సొసైటి అధ్యక్షుడు చంద్ర శేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టరు రామకృష్ణారెడ్డి, వృషభాచలేశ్వర స్వామి దేవస్థాన ఛైర్మన్ వెంకటేష్, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రాయచోటి పట్టణ అభివృద్ధి సుందరీకరణే ధ్యేయం - ఎమ్మెల్యే

రాయచోటి, మార్చి 12, ప్రభాత వార్త :

రాయచోటి పట్టణ అభివృద్ధి, సుందరీకరణే ధ్యేయంగా పని చేస్తున్నామని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని గున్నికుంట్ల రహదారి మార్గంలో రింగ్ రోడ్డు, పెమ్మాడపల్లె చెరువు కట్ట వరకు నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలకు అమర్చిన ఎల్ఇడి స్ట్రీట్ లైట్ల ప్రారంభ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ దశరరథరామిరెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలోని గున్నికుంట్ల రహదారి మార్గంలో రహదారిని సుందరంగా విస్తరణ చేయడంతో పాటు నూతనంగా విద్యుత్ స్తంభాలకు ఎల్ఇడి వీధి లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఎల్ఇడి లైట్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పట్టణంలో అభివృద్ధి పనులతో పాటు కూడళ్లలో సుందరీకరణ పనులు చురుగ్గా సాగుతున్నాయన్నారు. చెన్నముక్కపల్లె రింగ్ రోడ్డు నుంచి ఠాణా వరకు సెంట్రల్ లైటింగ్‌ను త్వరగా ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిసి నాయకుడు పల్లపు రమేష్, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ కొలిమి హరూన్‌బాష, షబ్బీర్, ఎతదితరులు పాల్గొన్నారు.

## రైల్వేకోడూరు నియోజకవర్గంలో పెను మార్పులకు శ్రీకారం

### - రూపానందరెడ్డి రాకతో టీడీపీ కార్యకర్తల్లో నూతనోత్సాహం



ఓబులవారిపల్లె, మార్చి 12, ప్రభాతవార్త:

గత కొన్ని సంవత్సరాలుగా రైల్వేకోడూరు నియోజకవర్గం దేశం పార్టీ కార్యకర్తల్లో నిరుస్తాహం ఉండేది. టీడీపీకి కంచుకోటగా ఉన్న కోడూరు నియోజకవర్గం రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టినినాటినుంచినేటి వరకు వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి వరకు హవా సాగిస్తుంది. ఈసారి 2024 ఎన్నికల్లో ఎలాగైనా రైల్వేకోడూరు నియోజకవర్గం ఎమ్మెల్యే టీడీపీ అభ్యర్థి విజయకేతనం ఎగురవేయాలంటూ కార్యకర్తలు గట్టి విశ్వాసంతో ఉన్నారు. టీడీపీ రైల్వేకోడూరు నియోజకవర్గం ఇన్‌ఛార్జిగా రూపానందరెడ్డి అధిష్టానం నియమించడంతో టీడీపీ నాయకుల్లోనూ, కార్యకర్తల్లోనూ నూతనోత్సాహం కట్టలు తెంపుకొని వచ్చినట్లు తెలుస్తోంది. మంగళవారం స్థానిక పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్లో నిర్వహించిన తెదేపా ఆత్మీయ పరిచయ సమ్మేళన కార్యక్రమానికి వందల సంఖ్యలో టీడీపీ శ్రేణులు కార్యకర్తలు రావడం ముక్కా రూపానందరెడ్డికి మరియు ఆయన కుమారుడు సాయి వికాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ వారికి శాలువా కప్పి సన్మానించారు. ఎన్నికల్లో తెదేపా గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, ఐదు మండలాల నుంచి నాయకులు, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మలమడుగుపై బాబూ, లోకేష్‌లు గట్టి నిర్ణయం తీసుకోవాలి

- టికెట్ ఇవ్వండి.. ఎమ్మెల్యే పదవిని కానుకగా ఇస్తా- పొరపాటు చేయొద్దని మనవి
- నాన్నలా త్యాగం చేసేది లేదని కార్యకర్తలకు మనవి
- సుధీర్‌రెడ్డి ఎమ్మెల్యేగా విఫలం - భూపేష్‌రెడ్డి



జమ్మలమడుగు, మార్చి 12, ప్రభాతవార్త: జమ్మలమడుగు అసెంబ్లీ టికెట్‌పై తెదేపా జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, లోకేష్‌బాబు గట్టి నిర్ణయం తీసుకోవాలని జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల సుబ్బరామిరెడ్డి కోరారు. మంగళవారం స్థానిక ప్రొద్దుటూరు రోడ్డులోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసి ప్రసంగించారు. 2021 నవంబరు 26న తాను జమ్మలమడుగు తెదేపా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి పార్టీ చెప్పిన ప్రతి కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో, క్రమశిక్షణతో పని చేశానన్నారు. 2024లో జమ్మలమడుగులో తెదేపా జెండాను ఎగురవేయాలని సంకల్పంతోనే గుండ్లకుంట కుటుంబం అనే పరిస్థితి ఉండేది ఆ కుటుంబం పార్టీని వదిలి వెళ్లాక తెదేపా జెండాను భుజాన వేసుకొని 1983 నుంచి టీడీపీకి మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరిని కలుపుకొని నేడు ఈ స్థాయికి తీసుకురావడం జరిగిందన్నారు. పార్టీనీ ఈ స్థాయికి తీసుకురావడానికి సహకరించిన చంద్రబాబునాయుడుకు రుణపడి ఉంటానన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీ, జనసేనతో బీజేపీతో పొత్తు పెట్టుకున్నప్పటికీ జమ్మలమడుగు టికెట్‌ను చేజార్చవద్దని కోరారు. టికెట్ ఇవ్వండి జమ్మలమడుగు ఎమ్మెద్యే పదవిని కానుకగా ఇస్తానని తెలిపారు. ఒకానొక సమయంలో భూపేష్‌రెడ్డి కన్నీటితో టికెట్ విషయంలో తనకు పొరపాటు చేయవద్దని మనవి చేశారు. దేవగుడి కుటుంబానికి రాజకీయాలు కొత్త కాదన్నారు. మేము వైసీపీలో ఉన్నా, టీడీపీలో ఉన్నా జమ్మలమడుగు అభివృద్ధి కాంక్షించే పని చేస్తామన్నారు. ఎమ్మెల్యేగా సుధీర్‌రెడ్డి విఫలం చెందారని జమ్మలమడుగు అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. యువగళంలో లోకేష్‌బాబుకు జమ్మలమడుగు యువత జోష్ చూపించడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ టీడీపీ బీజేపీ జనసేన పొత్తుల్లో ఇబ్బందులు ఏమీ ఉండవని ఆశిస్తున్నామన్నారు. భూపేష్‌రెడ్డి నిర్ణయమే నా నిర్ణయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవగుడి సోదరులు చదిపిరాళ్ల వేణుగోపాల్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, శివనారాయణరెడ్డి, జయరామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శివనాథ్‌రెడ్డి, 15వేల మంది కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సుగవాసి సుబ్రమణ్యంను కలిసిన ముదిరాజ్ సాధికార సమితి నేతలు



రాయచోటి గ్రామీణ, మార్చి 12, ప్రభాతవార్త: రాజంపేట పార్లమెంటు టీడీపీ అభ్యర్థిగా సుగవాసి బాల సుబ్రమణ్యంను టీడీపీ అధిష్టానం ఖరారు చేయడంతో మంగళవారం ముదిరాజ్ సాధికార సమితి నేతలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగ టీడీపీ రాష్ట్ర ముదిరాజ్ సాధికార సమితి సభ్యులు మండ్ల రామాంజనేయులు, రాజంపేట పార్లమెంటు ముదిరాజ్ సాధికార సమితి కన్వీనర్ మాగి వెంకటరమణ, రాజంపేట పార్లమెంట్ టీడీపీ ఎస్టీ సెల్ అధ్యక్షులు అమావాస్య రెడ్డయ్య, తంబళ్లపల్లె నియోజకవర్గ జనసేన నాయకులు ప్రకాష్‌రెడ్డి, మస్తాన్, యువ నాయకులు రమేష్, సుదర్శన్ తదితరులు ఆయనను కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో ముదిరాజ్ సమితి తరుపున అండగా నిలబడి తెదేపా విజయానికి కృషి చేస్తామన్నారు.

## అభివృద్దే జగనన్న ప్రధాన లక్ష్యం



గోపవరం, మార్చి12 ప్రభాతవార్త;

అభివృద్దే జగనన్న ప్రధాన లక్ష్యం అని మార్కెట్ యార్డు వైస్ చైర్మెన్ నాగం సుబ్బారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని నాల్గవ వార్డులో మంగ్లవారం ఇంటి పట్టాల పంపిణీ చేసారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న హయాంలోనే ప్రజలకు మెరుగైన సేవలందాయన్నారు. పేదరిక నిర్మూళనే ప్రధాన లక్ష్యంగా బావించే జగనన్నను మరోమారు మఖ్యమంత్రిని చేసుకొందామన్నారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ ప్రధాన నాయకులు రఘురామిరెడ్డి, పిడుగు సుబ్బారెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## గ్రేడ్1 మున్సిపాలిటీగా పులివెందుల

### - ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన పురపాలిక సభ్యులు



పులివెందుల రూరల్, మార్చి 12, ప్రభాతవార్త : పులివెందుల మున్సిపాలిటీని గ్రేడ్2 నుండి గ్రేడ్1 మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేయడం హర్షణీయమని పులివెందుల మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డిలు పేర్కొన్నారు. పులివెందుల మున్సిపాలిటీ కౌన్సిల్ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పాలకవర్గ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ జనాన్ని, విస్తీర్ణం, ఆదాయ, వ్యయాలను పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం గ్రేడ్1గా అప్‌గ్రేడ్ చేయడం వలన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ రకాల పేరుతో నిధులు విడుదలయ్యే అవకాశం ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి, వైస్‌ఛైర్మన్ హఫీజ్, సభ్యులు పాల్గొన్నారు.

## విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలి

### : సబ్ స్టేషన్‌ను తనిఖీ చేసిన విద్యుత్ శాఖ సూపరింటెండెంట్



బద్వేలు అర్బన్, మార్చి 12 ప్రభాతవార్త :

విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాల్సిన బాధ్యత అందరిపై ఉందని విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఎస్.రమణ పేర్కొన్నారు. మంగళవారం ఆయన అగ్రహారం 33/11కెవి సబ్ స్టేషన్‌ను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. అనంతరం బద్వేలు, గోపవరం, బి.మఠం, అట్లూరు మండలాల క్షేత్రస్థాయి సిబ్బంది మరియు అధికారులతో విద్యుత్ బద్వేలు విద్యుత్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఎండల తీవ్రత అధికంగా ఉన్నందు వలన ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా చూడాలని, అలాగే లో వోల్టేజి సమస్యలను అధిగమించుటకు అవసరమైన నూతన ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూ టి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కుళాయప్ప, రామిరెడ్డి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

### : చెక్కులను అందజేసిన ఎమ్మెల్సీ



బద్వేలు అర్బన్, మార్చి 12 ప్రభాతవార్త : బద్వేలు పట్టణంలో వైఎస్సార్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మహిళలకు సామాజిక పెట్టుబడి నిధికింద వైఎస్సార్ చేయూత చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 13 వసంతాలు పూర్తి చేసుకుని 14వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఎన్‌జీవో కాలనీలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వైసీపీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు చేసిన మేలు మరియు పథకాల గురించి వివరించారు. ముఖ్యంగా సచివాలయ వ్యవస్థ దాని వలన ప్రజలు పొందుతున్న ప్రయోజనాలను వివరించారు. ప్రజల ఆశీస్సులతోనే పార్టీ ఈస్థాయిలో ఉందని ఆయన తెలిపారు. ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే మరోసారి జగన్ ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధ, కుడా ఛైర్మన్ గురుమోహన్, మున్సిపల్ ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, సగర బీసీ కార్పోరేషన్ ఛైర్మన్ రమణమ్మ, మున్సిపల్ వైస్ ఛైర్మన్లు సాయిక్రిష్ణ, గోపాలస్వామి, సుందరరామిరెడ్డి, యద్దారెడ్డి వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవిత్ర రంజాన్ ప్రారంభోత్సవ పర్వదిన శుభాకాంక్షలు



పీలేరు, మార్చి 12 ప్రభాతవార్త: పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ముస్లీం సోదరులు నెలరోజుల పాటు నియమ నిష్టలతో కఠిన ఉపవాస దీక్షలు ఆచరించి ముస్లీం సోదరభావాన్ని పెంపొందించి వారి జీవితాల్లో నూతన ఉత్సాహాన్ని నింపాలనిమహమ్మద్ ప్రవక్త ద్వారా దివ్య ఖురాన్ ఆవిర్భవించిన రంజాన్ మాసంలో అల్లాహ్ కపకు పాత్రులౌతారని క్రమశిక్షణ, దాతత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్ మాసం గొప్ప సందేశం అంటూ ముస్లీం సోదరీ సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు అని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

## ఫ్యాక్షన్ గ్రామాల్లో పల్లె నిద్ర-సీఐ

ముద్దనూరు, మార్చి 12, ప్రభాతవార్త: రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కొర్రపాడు గ్రామంలో మంగళవారం రాత్రి సీఐ దస్తగిరి ఆధ్వర్యంలో పల్లె నిద్రకార్యక్రమంలో



భాగంగా గ్రామసభ చేపట్టారు. జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు సమస్యాత్మక గ్రామాలలో పల్లెనిద్ర కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యాక్షన్ వీడి ప్రశాంతంగాజీవించండిఅని ప్రజలకు వివరించారు. రాజకీయ నాయకుల ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా, నిర్భయంగా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకుపాల్పడకుండాప్రశాంత వాతావరణంల ోఓటుహక్కు వినియోగించుకోవాలనిగ్రామ ప్రజలకు సూచించారు. ఎవరైన ముఠా కక్షలు, అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని తెలిపారు.

## పేద మహిళలకు తీవ్ర అనారోగ్యం

### - సాయం కోసం ఎదురుచూపు



చిట్వేలి, మార్చి 12, ప్రభాతవార్త: అంగన్‌వాడీ వర్కర్‌గా విధులు నిర్వహిస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న చిట్వేలి మండలం వెంకటరాజుపల్లి హరిజనవాడకు చెందిన కుని నారాయణ భార్య చంద్రమ్మకు అనారోగ్యం రూపంలో కొండంత కష్టం వాటిల్లింది. కడుపు లోపల ప్రేగు పూర్తిగా చెడిపోవడం, చికిత్సకు తమ శక్తికి మించి ఖర్చు చేశామన్నారు. రెండు దశలుగా చికిత్స చేయాల్సి ఉండడంతో ఆర్థికంగా వెనకబడ్డ తమ కుటుంబం వైద్య ఖర్చులు భరించే శక్తి లేక దాతల సాయం కోరుతున్నామన్నారు .మనసున్నదాతలు సహకరించ ండి అంటూ పత్రికా వేదికగా వేడుకున్నారు. ఫోన్ పే నంబరు 9550987078.

## ఘనంగా వైకాపా 14వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

పులివెందుల రూరల్, మార్చి 12, ప్రభాతవార్త వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏర్పడి నేటికి 14వసంతాలు పూర్తి అయిన సందర ంగా పులివెందుల పట్టనంలోని వైఎస్ ఆర్‌సీపీ కార్యాలయం వద్ద మంగళవారం పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో కేకు కత్తిరించి అందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వరప్రసాద్, వైస్‌ఛైర్మన్ హాఫీజ్, రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టరు హాల్ గంగాధర్‌రెడ్డి, కౌన్సిలర్లుకిషోర్, డేనియల్, లక్ష్మిభార్గవి, కాంతమ్మ, కోఆప్షన్ సభ్యుడు చంద్రమౌళి, సంపత్, వైకాపానాకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం వైఎస్ఆర్‌సీపీ జెండాను ఎగురవేసి సంబరాలు జరిపారు.

## పేదలు అభివృద్ధి చెందేలా సంక్షేమ పథకాలు

వేంపల్లె, మార్చి 12, ప్రభాతవార్త : రాష్ట్రంలో పేదలు అభివృద్ధి చెందేలా సంక్షేమ పథకాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి అన్నారు. వేంపల్లెలోని షాదీఖానాలో మంగళవారం వైఎస్ఆర్ చేయూత మెగా చెక్కు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టి కార్పొరేషన్ల ద్వారా రుణాలు పొందాలంటే ఇబ్బందులు పడువారన్నారు. అలాంటిది పేద వారికి పెట్టుబడి ఉచితంగా ఏడాదికి రూ.18750 చేయూత పథకం ద్వారా అందిస్తున్నారని, ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగంచేసుకోవాలనికోరారు. 2666మందికి రూ.4.99కోట్లు చేయూతగా నాల్గో విడత మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ మండల కన్వీనరు చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీటీసీలు ఖాన్, మణిగోపాల్‌రెడ్డి, కటిక చంద్ర, భారతి, సర్పంచి మల్లయ్య, మండల సమాఖ్య అధ్యక్షురాలు స్వాతి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బలగాలతో కవాతు

ముద్దనూరు, మార్చి 12, ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు యర్రగుంట్ల మండలంలోని పోట్లదుర్తి, చిర్రాజుపల్లె, దండుపల్లి గ్రామాలతో పాటు యర్రగుంట్లలో ట్రైనీ డీఎస్పీ శ్రీకాంత్, యర్రగుంట్ల పోలీస్‌ఇన్స్‌పెక్టర్ ఆర్.ఈశ్వరయ్య, ఎస్ఐలు భాస్కర్‌రెడ్డి, చిరంజీవి, జితేందర్ కుమార్, కమాండర్ సీమాబల్‌లు కలిసి కేంద్రబలగాలతో కవాతు నిర్వహించారుఈ కార్యక్రమంలో జమ్మలమడుగు ట్రైనీ డీఎస్పీ శ్రీకాంత్, యర్రగుంట్ల ఇన్స్‌పెక్టర్ ఆర్.ఈశ్వరయ్య, ఎస్ఐలు భాస్కర్ రెడ్డి, చిరంజీవి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

